విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 01, జనవరి 2024 4 పేజీలు

సమ్మెలోకి ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్

విశాలాంధ్ర - కావలి : రాష్ట్ర ఏఐటీయూసీ ఆదేశాల మేరకు జనవరి 3 నుంచి సమ్మెలోకి వెళుతున్నట్లు ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కావలి నియోజకవర్గ కన్వీనర్ ఎండ్లూరి రవి, గౌరవ అధ్యక్షులు కొప్పర్తి నాగరాజు, పట్టణ అధ్యక్షులు ఎండ్లూరి ఆదినారాయణ, కార్యదర్శి తన్నీరు వెంకటేష్ లు పేర్కొన్నారు. ఆదివారం కావలి పట్టణం రైల్వే రోడ్డు లోని జర్నలిస్టు క్లబ్‌లో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 7వ తేదీన రాష్ట్ర ఏఐటీయూసీ ఆద్వర్యంలో గతంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని, అలానే పిఎఫ్, వస్తు సామాగ్రిని అందజేయాలని, తదితర డిమాండ్ల తో ప్రభుత్వానికి సమ్మె నోటు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే నోటీసు ఇచ్చిన 10 రోజుల్లోనే ప్రభుత్వం పరిష్కరిస్తామని తెలిపి 20 రోజులు కావస్తున్నా స్పందన లేదన్నారు. పలు డిమాండ్ ల పరిష్కారం కొరకు సమ్మెలోకి వెళ్తున్నామని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు ఇంతవరకు నిలబెట్టుకోలేదని అన్నారు. మా న్యాయమైన హామీలు నెరవేర్చే వరకు ఈ సమ్మె కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

మదరసాలంటే జగన్ రెడ్డికి చులకన భావం తగదు

23

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మదరసాలంటే జగన్ రెడ్డికి పడదా ముస్లింలంటే చులకన భావం తగదు. 50,000 రూపాయలు మదరసా ఈ మునర్వా సంస్థకు ఆర్థిక సహాయం చేసి ప్రభుత్వానికి భాద్యతను గుర్తు చేసిన ప్రముఖ పాన్ ఇండియా కొరియోగ్రాఫర్ జానీ భాయ్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాలుగు సంవత్సరాల నుంచి మదరసాల నిర్వహణకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని నిలిపివేసిపలుమార్లు ప్రభుత్వ అధికారులకు గుర్తు చేసినా లెక్క చేయక మధురాసాల నిర్వీర్యానికి కారణం అవుతుంది అనిజనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ద్వారా తెలుసుకొని నెల్లూరు రూరల్ లోని మధురసా ఈ మన్వర్ సంస్థకు తొలితగా 50వేల రూపాయల ఆర్థికసహాయాన్నిఅందజేసిమదరసాను యధావిధిగా కొనసాగించేందుకు అవసరమైన చర్యలు తీసుకునేటట్లు ప్రముఖ పాన్ఇండియా కొరియోగ్రాఫర్ జానీ బాయ్ తెలిపారు.నేను చేసిన ఆర్థిక సాయం పెద్దది కాకపోవచ్చు... ఈ విధంగానైనా ప్రభుత్వానికి మదరసాలను కాపాడుకోవాల్సిన బాధ్యతను గుర్తు చేస్తూ అనాదిగా అనాదిగా మతాచారంగా భావిస్తున్న మదరసాలకు ప్రభుత్వం అందించాల్సిన నిధులను కేటాయించి ముస్లింల మనోభావాలు దెబ్బతియ్య వద్దని గుర్తు చేస్తున్నాను.అనాదిగా ముస్లింలు మదరసాల చదవడం గొప్పగా భావిస్తూ... కొంతమంది వాటిలోనే చదివించటం ఆచారంగా ఉంది.వాటికి ప్రభుత్వ సహకారం దశాబ్దాలుగా నడుస్తుంది.. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి వాటి నిర్వహణకై ఖర్చును శాలరీలను మిడ్ డే మీల్స్ కు అవసరమైన నిధులను సమకూర్చకుండా వాటిని నిర్వీర్యం చేయాలని చూడడం సమంజసం కాదు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బద్దిపూడి సుదీర్ తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో ప్రశ్నిస్తే.కేసులు, బెదిరింపులు..మాజీ మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఆంధ్రాలో బ్రిటీష్ పాలనతలపిస్తోందన్నారని అంతకన్నా ఘోరంగా తయారైందని మాజీమంత్రి, నగర నియోజక వర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు నగరం 6వ డివిజన్ ఉడ్ హౌస్ సెంటర్ తదితర ప్రాంతాల్లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు వారికి ఘన స్వాగతం పలికారు. డివిజన్‌లోని ప్రతీ ఇంటికి...ప్రతీ షాపు కెళ్లి... టీడీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని తెలియజేస్తూ...వైసీపీ అరాచకాలను వివరించారు. ఈ సందర్భంగామాజీ మంత్రి నారాయణ మాట్లాడుతూఈ ప్రభుత్వం దెబ్బతికి చిరు వ్యాపారుల కళ్లల్లో నీళ్లొస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఆంధ్రాలో బ్రిటీష్ పాలన తలపిస్తోందన్నారు. అధికారులు ప్రజాప్రతినిధుల మాటలు వినడకుండా...వారికి ఉన్న చట్టపరమైన అధికారాలను అమలు చేసి...ప్రజలకి సేవ చేయాలని ఆయన పోలీసులకి విజ్ఞప్తి చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టికెట్లు లేకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మార్చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎందుకంటేఆ నియోజకవర్గంలో పరిపాలన బాగా లేదని వైసీపీ ప్రభుత్వం, జగన్మోహన్‌రెడ్డి ఒప్పుకున్నట్టేనన్నారు. ఎంపీ, మంత్రి, ఎమ్మెల్యేలు పరిపాలన బాగా చేయలేదన్నది తేట తెల్లమై పోయిందన్నారు. ఇలాంటి దౌర్భాగపు పరిపాలనని ప్రజలు ఇన్నాళ్లు సహించారని తెలిపారు. కొత్త సంవత్సరంలో కొత్త ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి మా నిర్ణయాన్ని అప్పుడు బయట పెడుతామని ప్రజలు చెబుతండడం సంతోషకరమన్నారు. 2024లో ప్రజలందరికి మంచి జరగాలనిప్రతీ ఒక్కరికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని చెప్పారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూసర్వేపల్లి కాలువ తవ్వడం వలనేఆ ఇళ్లన్నీ పడిపోయాయని ఆరోపించారు. ఇంత జరుగుతుంటేఎమ్మెల్యే అనిల్ ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు. గోడ కట్టలేని అనిల్.నెల్లూరుని ఏం అభివృద్ధి చేస్తావంటూ ఎద్దేవా చేశారు. నారాయణ మీద అభ్యర్థిని పెట్టలేని మీరు.మగాళ్ల అంటూ సీఎం జగన్మోహన్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడారు. ఎవరిని నిలబెట్టినా... భారీ మెజారిటీతో నారాయణ గెలుపు తథ్యమని సవాల్ విసిరారు. పోలీసులంటే నాకు చాలా గౌరవం ఉందనిమా కార్యకర్తల జోలికి వస్తే ఊరుకోనన్నారు. అనీల్ నీకు దమ్ము ధైర్యం ఉంటేనెల్లూరు నుంచి పోటీ చేయ్ అంటూసవాల్ విసిరారుఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మామిడాల మధు,6వ డివిజన్ అధ్యక్షుడు కొండ ప్రవీణ్, డివిజన్ ఇంచార్జ్ పూర్ణ,జనరల్ సెక్రటరీ సాయి,యూనిట్ ఇంచార్జు నరహరి,రామకృష్ణ,బూత్ కన్వీనర్ రవి, రాజేశ్వరిమేంట బ్రహ్మం గుప్త,సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కవిత, విజయ దుర్గ తదితరులు పాల్గొన్నారు..

ఉధృతంగా సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల 12వ రోజు సమ్మె నెల్లూరు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జరిగింది. సమగ్ర శిక్ష జేఏసీ నాయకులు మాట్లాడుతూమన సమగ్ర శిక్ష రాష్ట్ర నాయకత్వాన్ని విద్యాశాఖ మంత్రి చర్చలకు పిలిచి అందులో మా న్యాయమైన సమస్యల గురించి ఒక్కదాని కూడా స్పందించలేదు. ప్రభుత్వం కావాలని మా పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మేము అడిగినటు వంటి డిమాండ్లలో ఏ ఒక్కటి కూడా సానుకూలంగా స్పందించలేదు ఇది ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అని ఆవేదన వ్యక్తం చేశారు. మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు కూడా సమ్మెను కొనసాగి స్తామని తెలియజేశారు. ఈరోజు సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మెకు సంఘీభావంగా ఏపీటీఎఫ్ జిల్లా నాయకత్వం మాకు సంఘీభావం, మద్దతు ప్రకటించి ఎన్నో నెలల నుంచి జీతాలు లేక ఇబ్బంది పడుతున్న కూడా ఈ ప్రభుత్వం స్పందించలేదు అంటే కొంచెం కూడా మానవత్వం లేదు అని మాట్లాడటం జరిగింది. అలాగే విడవలూరు మండల యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘ నాయకులు జీతాలు లేక చాలీచాలిని వేతనాలతో కుటుంబాలు గడుపుతున్న మిమ్మల్ని అందరిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే ఈరోజు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు నెల్లూరు జిల్లా ఆపస్ ఉపాధ్యాయ సంఘం మద్దతు మరియు సంఘీభావం ప్రకటించింది. మీ సమస్యలు పరిష్కారం కాకపోతే మీ తరఫున మేము కూడా వచ్చి ప్రత్యక్షంగా పోరాటంలో పాల్గొని మీ అందరికీ అండగా నిలబడతామని అన్ని ఉపాధ్యాయ సంఘాలు మద్దతు పలికాయి. ఈ కార్యక్రమంలోసమగ్ర శిక్ష ఉద్యో గులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల అర్ధనగ్నప్రదర్శన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తమ న్యాయమైనటువంటి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న సమ్మెలో భాగంగా, ఆరవ రోజు ముత్తుకూరు బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్య దర్శి కే. పెంచల నరసయ్య, సిఐటియు రూరల్ అధ్య క్షులు కొండా ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరిం చాలని, గత ఆరు రోజుల నుంచి సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా వ్యవహరించడం దుర్మార్గం. ఇప్పటికే గత నాలుగున్నర సంవత్సరాల నుండి అనేక దఫాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే సమ్మెలోకి పోవాల్సి వచ్చింది. ఈ సమ్మెను పరిష్క రించాల్సినటువంటి రాష్ట్ర ప్రభుత్వం సమస్యను మరింత జటిలం చేస్తున్నది. పోటీ కార్మికులను దించి కార్మికులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నది. సమ్మెలో పాల్గొంటున్న కార్మికులపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా, వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ, మిమ్మల్ని విధుల నుండి తొలగిస్తాము అని మున్సిపల్ కార్మికులకు నోటీసులు ఇవ్వడం దుర్మార్గం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం భేషజాలకు పోకుండా దళిత, గిరిజనులు అయినటువంటి మున్సిపల్ కార్మికులు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పట్ల మొండిగా వ్యవహరిస్తే, పోరాటాలని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు సుజాతమ్మ, దేశ మూర్తి, భారతి, వజ్రమ్మ, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మేకపాటి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ఆత్మకూరు : కొత్త ఆశలు, ఆకాంక్షలతో 2024వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరమంతా తనపై చూపిన విశేషమైన ప్రేమాభిమానాలు, ఆదరణకు ప్రజానీకానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మీ ప్రోత్సాహం, సహకారంతో ఆత్మకూరు నియోజకవర్గంలో అనితర సాధ్యమైనటువంటి సంక్షేమాభివృద్ధి పనులను సాధించినట్లు చెప్పారు. ప్రతి నూతన సంవత్సరం కొత్త అవకాశాలను కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకుని ప్రతిఒక్కరూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గత అనుభవాలను నెమరువేసుకుంటూ పొరపాట్లకు తావులేకుండా నూతన ఆలోచనలతో ప్రజలంతా ముందుకు సాగాలన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అనేక అంశాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలవడం గర్వకారణమని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. ఆయనకు ప్రజల దీవెనలు మెండుగా ఉండాలని కోరారు. ఈ కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఐశ్వర్యాన్ని తీసుకువచ్చే ఏడాది కావాలని అభిలషించారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క కుటుంబంలోనూ ఆనందం నింపే సంవత్సరంగా 2024 గుర్తుండిపోవాలని ఆకాంక్షిస్తూ.. ప్రజలందరికీ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్ వాడీల వినూత్న నిరసన

దున్నపోతుకు వినతిపత్రం ఇచ్చిన అంగన్ వాడీలు

విశాలాంధ్ర-ఆత్మకూరు : తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గత 20 రోజులుగా నిరసన తెలుపుతున్న అంగన్ వాడీలు ఆదివారం వినూత్న నిరసనగా దిగారు. దున్నపోతుకు అర్జీలు ఇచ్చిన అంగన్ వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలంటూ విన్నవించారు. రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలు పట్టించుకోవడం లేదనే అభిప్రాయం కలిగేలా దున్నపోతుకు వినతిపత్రం అందచేసి ఇప్పుడైనా తమ సమస్యను పరిష్కరించాలంటూ వినూత్న తరహాలో నిరసన తెలిపారు. న్యాయమైన తమ సమస్యల పట్ల ప్రభుత్వం దున్నపోతుపై వర్షం పడినట్లుగా వ్యవహరిస్తోందని, అందుకోసం దున్నపోతుకే వినతిపత్రం అందచేసినట్లు ఆత్మకూరు ప్రాజెక్ట్ కార్యదర్శి రాధ తెలిపారు. వీరి నిరసనగా మద్దతుగా సీఐటీయు నాయకులు డేవిడ్ రాజు, నాగయ్యలు ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఎన్నో ఏళ్లుగా పలు సమస్యలు ఎదుర్కొంటున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయుసీ నాయకులు ఆదివారం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందచేశారు. రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు బస్టాండ్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానిక వినతిపత్రం అందచేసి అనంతరం నిరసన ర్యాలీని మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జంగం నాగరాజు, మున్సిపల్ అధ్యక్షులు షేక్ మునీర్ బాష, కార్యదర్శి బి హజరత్తు, వైస్ ప్రెసిడెంట్ పీ కృష్ణయ్య, ట్రెజరర్ ఎం చెంచయ్య, కార్మికులు పాల్గొన్నారు.

నగరంలో జనవరి నూతన సంవత్సర కాంతులు

-విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబు..కిక్కిరిసిన స్వీట్స్ దుకాణాలు

27, 28, 29

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : జనవరి నూతన సంవత్సరం 2024 సందర్భంగా నగరంలో విద్యుత్ దీపాలంకరణలతో నగరం నేత్రానందంగా ముస్తాబయింది. నిర్వాహకులు పలు కూడళ్లలో నేత్రానందంగా విద్యుత్ దీపాలంకరణ నిర్వహించారు. ఆ అలంకరణ చూసేందుకు నగరవాసులు ఆదివారం ఆసక్తి చూపారు. పలువురు ఆ దీపాలంకరణను సెల్ ఫోన్లలో బంధిస్తూ, సెల్ఫీలు దిగుతూ దర్శనమిచ్చారు. ప్రధానంగా ఏబీఎం కాంపౌండ్ లోని చర్చి, వి ఆర్ సి కూడలి వద్దనున్న చర్చి, కనికల ఆస్పిటల్ సమీపంలోని చర్చి తదితర ప్రాంతాల వద్ద ఉన్న చర్చులో విద్యుత్ కాంతులతో ఆకర్షించేలా అలంకరణను నిర్వహించారు. ఆత్మకూరు బస్టాండ్, బోసు బొమ్మ సెంటర్, కనకమహల్, గాంధీ బొమ్మ, విఆర్ సి, వేదాయపాలెం, అయ్యప్ప గుడి సెంటర్, తదితర ప్రధాన కూడళ్ళలో విద్యుత్ వెలుగులతో నగరం శోభాయమానంగా దర్శనమిచ్చింది. సోమవారం నూతన సంవత్సరం జనవరి సందర్భంగా ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకునేందుకు తగు ఏర్పాట్లను చేసుకున్నారు. ప్రధానంగా నగరంలోని మురళీకృష్ణ, మయూరి, అలేఖ్య, మధుర, ములుమూడు బస్టాండ్సమీపంలోని, బీఈడీ కాలేజీ సమీపం వద్దనున్న నాగేశ్వరరావు స్వీట్స్ దుకాణాలు నగర ప్రజలతో కిక్కిరిసాయి. పలువురు నగర ప్రజలు నూతన వస్త్రాలను కొనుగోలు చేసేందుకు బట్టల దుకాణాల వద్ద బారులు తీరడం విశేషం. ఈ

సందర్భంగా నాగేశ్వరరావు స్వీట్స్ దుకా ణ నిర్వాహకులు మేకల నాగేశ్వరరావు, కార్తీక్ (కర్ణ) మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా అన్ని రకాల స్వీట్లు తమ వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలకు అందు బాటు ధరల్లోనే తమ వద్ద నేతి మిఠాయిలు (స్వీట్స్) లభ్యమవు తాయని తెలిపారు. సుమారు తమ దుకాణం 20 సంవత్సరాల నుంచి స్వీట్లు విక్రయాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వినియోగ దారులు ఆదరిస్తున్నారని, ఈ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు.

ఘనంగా పోతురాజు స్వామికి పొంగళ్ళు

16

విశాలాంధ్ర కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణంలోని పోతురాజు స్వామి గుడి వద్ద నెల పొంగళ్ళు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవతల వారసత్వ ధర్మకర్త దివి లింగయ్య నాయుడు పర్యవేక్షణలో స్వామివారి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. స్థానిక ముత్తరాశిపాలెం ఆచార దేవర ఇంటి నుండి భోణం పొంగళ్ళు పెట్టి అక్కడ నుండి ఊరేగింపు నిర్వహించి పోతురాజు స్వామికి పొంగళ్ళు చెల్లించారు. ప్రజలు ప్రతీ ఇంట వారులు పోస్తూ పోతురాజుస్వామి వారి భోణం ఊరేగింపును జయప్రదం చేసారు. గ్రామ పోతురాజు, పోతురాజుస్వామికి చేసిన కత్తి సేవ, విద్యావంతులు చెప్పిన పోతురాజు స్వామి కథను భక్తులు ఆశక్తిగా తిలకించారు. దీవెన బండారు అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. పోతురాజు స్వామి ఆచార కార్యక్రమాలను సమర్ధవంతంగా చేసిన విధ్యావస్తుడు గొట్టిముక్కల గోవర్ధన్, కన్నమనీడు పల్నాటి చెన్నయ్య, రాధయ్య, పూజారులు మాల్యాద్రి, రామరాజు, గ్రామ పోతురాజు లకు దివి లింగయ్య నాయకుడు, పిడికిటి వెంకటేశ్వర్లు శాలువాతో సన్మానించారు. పోతురాజు స్వామి కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న చికెన్ సెంటర్ సురేష్ రెడ్డి కి నిర్వాహక కమిటీ సత్కరించింది. కార్యక్రమంలో మాదాల మాల్యాద్రి, మంగపాటి కృష్టయ్య, పల్నాటి వీరుల ఆచారస్తులు చక్కా వెంకట కేశవరావు, చక్కా చెన్నకేశవరావు (శ్రీ లక్ష్మీ వాచ్), చక్కా సుబ్రహ్మణ్యం, మోసంగి ప్రసాద్, పిన్నంరాజు ప్రభాకర్, తొట్టెంపూడి వేణు, తల్లపనేని నరసింగరావు, బత్తిన కోటేశ్వరరావు, దామా మల్లేశ్వరరావు, మంగపాటి శ్రీను, మందలపు మాలకొండయ్య, మందలపు సుబ్బారావు, మంగపాటి శ్రీను, దావులూరి శేషమ్మ, గర్రం మల్లిఖార్జున, గుండవరపు శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

ధన్యవాదాలు తెలిపిన కో ఆప్షన్ నెంబర్ ఖాదర్ బాష

విశాలాంధ్ర - ఉలవపాడు : కందుకూరు నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీలకు పెద్దపీట వేస్తూ కందుకూరు శాసనసభ్యులు మున్సిపల్ కార్పొరేషన్ లో అవకాశం కల్పించడంతో పై ఉలవపాడు మండల కో ఆప్షన్ ఖాదర్ బాష హర్షం వ్యక్తం చేశార ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కొందరు వ్యక్తులు పార్టీని విడామంటూ ప్రచారం చేయటం హాస్యాస్పదంగా ఉందని గతంలో వారు తెలుగుదేశం పార్టీ వారు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరే సదరు నాయకులు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని అది సరైన పద్ధతి కాదని వైసీపీ పార్టీకి ముస్లిం సోదరులు ఎప్పుడూ అండగా ఉంటారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు

కేంద్ర మంత్రిని కలిసిన బొల్లినేని

22

విశాలాంధ్ర-ఉదయగిరి : తిరుపతి జిల్లా తిరుమల తిరుపతి దేవస్థానంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు ఆదివారం కేంద్ర చిన్న మధ్య తరగతి పరిశ్రమల మంత్రి నారాయణ రాణి సతి సమేతంగా శ్రీవారిని దర్శించుకునేందుకు వచ్చిన కేంద్రమంత్రిని స్థానిక శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు కలిశారు సందర్భంగా కేంద్ర మంత్రితో కాసేపు బొల్లినేని ముచ్చటించారు.

అయోధ్య అక్షితలకు అఖండ స్వాగతం

-ఇంటింటికి పంపిణీ

విశాలాంధ్ర-ఆత్మకూరు: అయోధ్యలో రామమందిరంలో ప్రారంభం కానున్న తరుణంలో అయోధ్య క్షేత్ర తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటింటికి రామ అక్షితలు పంపిణీ కార్యక్రమం భాగంగా ఆత్మకూరుకు చేరుకున్న అక్షతలకు అఖండ స్వాగతం పలికారు. ఆదివారం సాయంత్రం మేళతాళాలతో మహిళలు, పలువురు భక్తులు ఊరేగింపుగా సత్రం సెంటర్ లోని కోదండ రామాలయానికి చేర్చారు. ప్రత్యేక పూజల అనంతరం మేళతాళాల ఊరేగింపుతో మహిళలు ఇంటింటికి రామ అక్షితలు, అయోధ్య రామమందిర చిత్రపటం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దోర్నాదుల సురేష్ బాబు, కుడుముల సుధాకర్రెడ్డి, జి సురేష్బాబు, చల్లా కృష్ణారెడ్డి, వేణు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కొత్త ఆశలు, ఆకాంక్షలతో 2024వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు ఆత్మకూరు నియోజకవర్గ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరమంతా తనపై చూపిన విశేష మైన ప్రేమాభిమానాలు, ఆదరణకు ప్రజానీకానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మీ ప్రోత్సాహం, సహకారంతో ఆత్మకూరు నియోజకవర్గంలో అనితర సాధ్యమైనటువంటి సంక్షేమాభివృద్ధి పనులను సాధించినట్లు చెప్పారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అనేక అంశాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలవడం గర్వకారణమని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రజలకు పెద్ద ఎత్తునసంక్షేమఫలాలుఅందుతున్నాయని అన్నారు. ఆయనకు ప్రజల దీవెనలు మెండుగా ఉండాలని కోరారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క కుటుంబంలోనూ ఆనందం నింపే సంవత్సరంగా 2024 గుర్తుండిపోవాలని ఆకాంక్షిస్తూ.. ప్రజలందరికీ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అసైన్మెంట్ కమిటీ లేకుండానే డీకే పట్టాలు.?

మంజూరు రెవిన్యూలో అవకతవకలు

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలం నవాబ్ పాలెం రెవిన్యూ గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములను డబ్బు, రాజకీయ పలుకుబడి కలిగిన వ్యక్తులకు కట్టబెట్టడం జరిగింది. అసైన్మెంట్ కమిటీ ఆమోదం లేకుండా డీకే పట్టాలు మంజూరు కాకుండానే ఆర్ఓఆర్ యాక్ట్ నియమ నిబంధనలకు విరుద్ధంగా వెబ్ల్యాడ్ ఆన్ లైన్లో నమోదు చేసి పట్టాదార్ పాస్ బుక్కులు అక్రమార్కులకు మంజూరు చేయడం జరిగింది. ప్రభుత్వ భూములను కాపాడవలసిన అధికారులే అక్రమాలకు పాల్పడుతుండటం తోటి కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. కావున తమరు వెంటనే జోక్యం చేసుకొని స్పెషల్ ఆఫీసర్ వారిచే సమగ్రమైన విచారణ జరిపించి అవినీతి అక్రమాలకు పాల్పడిన రెవిన్యూ అధికారులతో పాటుగా భూకబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అక్రమంగా మంజూరు చేసిన పట్టాదారు పాసుబుక్కులు రద్దు పరచి ప్రభుత్వ ఆస్తులు మరియు ప్రజల ఆస్తులను కాపాడవలసినదిగా హుస్సేన్ కోరారు.

జగన్ దృష్టిలో ముస్లింలంటే ఓటుబ్యాంకు మాత్రమే

చంద్రబాబు పథకాలు నిలిపివేయడమే పెద్దమోసం

కందుకూరులో ముస్లింల అభివృద్ధిపై చర్చకు సిద్ధమేనాలి ?

ముస్లింల ఆత్మీయ సమావేశంలో ఇంటూరి నాగేశ్వరరావు

టిడిపిలో చేరిన పలు కుటుంబాలు

12

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనే కందుకూరు నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీల అభివృద్ధి జరిగిందన్నది అక్షరసత్యమని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని 18వ వార్డు, ఉర్దూస్కూల్ వద్ద ముస్లింలతో నాగేశ్వరరావు ఆత్మీయ సమావేశం ఏర్పాటుచేశారు. ముస్లిం సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో హాజరై, తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపారు. ముఖ్యంగా యువకులు ఎంత ఉత్సాహంతోఘన స్వాగతం పలికి అభిమానాన్ని చాటుకున్నారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో వందల మందికి సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. మైనారిటీ కార్పొరేషన్ రుణాలు, విదేశీ విద్య, దుల్హన్, రంజాన్ తోఫా, ఇమామ్ మౌజం లకు జీతాలు... ఇలా అనేక పథకాలు పేదల కుటుంబాల్లో వెలుగులు నింపాయన్నారు. ముస్లిం కుటుంబాల్లో అర్హులైన వారికి జిప్లస్ త్రీ అపార్ట్మెంట్లలో అధిక సంఖ్యలో ఇల్లు కేటాయించామని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో షాదీఖానా నిర్మాణం కోసం స్థలం కేటాయించి, నిధులు కూడా మంజూరు చేసినట్లు నాగేశ్వరరావు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రాగానే ఆ విషయాన్ని పూర్తిగా పక్కన పెట్టారని విమర్శించారు. ముస్లింల మీద నిజంగా ప్రేమ ఉంటే, షాదీఖానా నిర్మాణం ఎందుకు మొదలు పెట్టించలేదని ఎమ్మెల్యే మహీధర్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యేకు ముస్లింలు కేవలం ఓటుబ్యాంకుగా మాత్రమే కనిపిస్తున్నారని విమర్శించారు. గత ఎన్నికలకు ముందు అమలవుతున్న పథకాలు నిలిపివేసి ముస్లిం సమాజాన్ని నిలువునా మోసం చేశారని అన్నారు. కందుకూరు నియోజకవర్గంలో ఎవరి హయాంలో ముస్లింలకు మేలు జరిగిందో చర్చకు సిద్ధమేనా అని నాగేశ్వరరావు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు గారి సమక్షంలో... షేక్ హాజీ బాషా, షేక్ షాజహాన్, ఇంకా పలు కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. ముస్లిం సమాజం ఇకనైనా జగన్ దుర్మార్గాలను, మోసాలను గమనించి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు సహకరించాలని కోరారు. నియోజకవర్గంలో ముస్లింలకు తాను ఆత్మీయ బంధువులా ఉంటానని, ఈసారి ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షులు జయకృష్ణ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేశారు.

బిటిపి 2024 డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :జడ్పీ కార్యాలయంలో ఆదివారం బిటిపి 2024 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జడ్పీ సీఈవో బీ చిరంజీవి చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ రెండు దశాబ్దాల నుంచి బహుజన ఉపాధ్యాయుల హక్కులసాదన కోసం, సమసమాజ నిర్మాణం కోసం బహుజన టీచర్స్ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని రాబోయే కాలంలోసంఘం ఇంకా ఎంతో పురోభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. జిల్లాలో ఉన్నటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలియజేశారుబిటిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ మాట్లాడుతూ బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తుందని, ఉపాధ్యాయులు అందరూ సంఘ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రాష్ట్ర

కోశాధికారి ఆదినారాయణ ,రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి మాల్యాద్రి , ఉపాధ్యక్షులు మనోజ్ ,కార్యదర్శి రఘు,తిరుపతయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నయ్య ,జిల్లా అధ్యక్షులుమనిసుబ్బు,ప్రధాన కార్యదర్శి మాసప్రసాద్ జిల్లా ప్రచార కార్యదర్శి కోలా కిరణ్ కుమార్ , నెల్లూరు నగర అధ్యక్షులు ఖాజా రహమతుల్లాప్రధాన కార్యదర్శి తలారి మలికార్జున వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుపాల్గొన్నారు.

కందుకూరు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు :కోటపాటి జనార్ధన్ రావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఈ నూతన సంవత్సరం 2024.. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, సరికొత్త విజయాలను అందించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పారిశ్రామిక వేత్త కోటపాటి జనార్ధన్ రావు ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. గత తప్పులను సరిదిద్దుకోవడానికి, నూతన లక్ష్యాన్ని సాధించడానికి కొత్త సంవత్సరంతో మరో అవకాశం వచ్చిందన్నారు. కొత్త ఏడాదిలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు. అవధుల్లేని సంతోషంతో 2024.. ప్రజల జీవితాల్లో గుర్తుండిపోవాలన్నారు. గతేడాదిలో జరిగిన మంచి కన్నా మరింత మేలు కలగాలని జనార్ధన్ రావు ఆకాంక్షించారు. పాత చేదును మరచి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికి విజయం వైపు అడుగులు వేద్దామని పిలుపునిచ్చారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు :ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి

విశాలాంధ్ర కందుకూరు రూరల్ : కందుకూరు నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు మానుగుంట మహీ ధర్ రెడ్డి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా 2024వ సంవత్సరంలో దేవుని అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసం తో షాలతో, సిరి సంపదలతో ఉండాలని ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి ఆకాంక్షించారు. అదేవిధంగా తెలుగువారు గొప్పగా నిర్వహించుకునే సంక్రాంతి పండుగ పర్వదినాన్ని వైభవంగా జరుపుకోవాలని సంక్రాం తి శుభాకాంక్షలు ముందస్తుగా ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి తెలిపారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : తెలు గుదేశం పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు నియో జకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు 2024 నూతన సం వత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్పి, నూతన సంవత్సరానికి హృదయపూర్వక స్వాగతం పలుకుదాం అన్నారు. కొత్త ఏడాదిలో అందరి కలలు సాకారం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నాను అని తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికీ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు ఇవ్వాలని ఆకాంక్షిం చారు.

ఇంటూరి రాజేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర కందుకూరు రూరల్ : కందుకూరు నియోజకవర్గం ప్రజలకు టిడిపి నెల్లూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా 2024లో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అలాగే ప్రతి కుటుంబానికి మంచి జరగాలని ఇంటూరి రాజేష్ దేవుడిని వేడుకున్నారు.. కందుకూరు నియోజకవర్గం ప్రజలు 2024లో ప్రతి కుటుంబానికి మంచి జరగాలని ఆకాంక్షించారు..

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు షేక్ రఫీ

విశాలాంధ్ర కందుకూరు రూరల్: రాష్ట్ర ప్రజలకు నెల్లూరు పార్లమెంట్. కందుకూరు నియోజకవర్గ ప్రజల కు. టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ 2024 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షేక్ రఫీ మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో నూతన లక్ష్యాలకు చోటివ్వాలని, సరికొత్త ఆలోచనలు, ఆశయాలతో ముందుకు సాగాలని సూచించారు. నూతన సంవత్సరం అంటే కేవలం తేదీ మారటం కాదని మన ప్రగతిని సమీక్షించుకునే సమయమని, లక్ష్యసాధనకు పునరంకితం కావాలని అన్నారు.ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని, ఆనందకరమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా విద్యా ర్థులు,యువత నూతన లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో వస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రణాళికతో ముందుకు సాగాలని, ఏర్పరుచుకున్న లక్ష్యాలను వచ్చే ఏడాది నాటికి చేరుకునేలా శ్రమించాలని సూచించారు.

పాత కాలానికి సెలవు..కొత్త కాలానికి ఆహ్వానం

పలుకూరు సర్పంచ్- వీరమల్లు శ్రీను

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :2023లో ఎన్నో ఒడిదుడుకులను, కష్టనష్టాలను ఎదుర్కొని, సుఖ సంతోషాల కోసం 2024 వ సంవ త్సరం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా మండలంలోని పలు కూరు గ్రామ ప్రజలకు, నాయకులకు పలుకురు సర్పంచ్ వీరమల్లు శ్రీను నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత కాలానికి స్వస్తి చెబుతూ కొత్త కాలానికి ఆహ్వానం పలకడానికి సిద్ధంగా ఉన్న ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2023 వ సంవత్సరంలో కందుకూరు నియోజక వర్గ ప్రజల సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతూ అందరి అభిమానం పొందిన కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర రెడ్డికి పలుకూరు గ్రామ ప్రజలు, నాయకుల తరఫున ప్రత్యేకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. 2024వ సంవత్సరంలో మరో కొత్త అధ్యాయాన్ని రచించటానికి వైసీపీ సంసిద్ధతమవుతుంది అని అందుకు ప్రజల సహకారం పూర్తిగా ఉందని ఆయన అన్నారు. రానున్న 2024 లో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

20 లీటర్ల సారా పట్టివేత -వంద లీటర్ల వాష్ ధ్వంసం

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ బి నయనతార ఆధ్వర్యంలో అక్రమంగా తయారు చేసి విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న 20 లీటర్ల సారాయి, వంద లీటర్ల బెల్లం ఊట (వాష్)ను, ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం తన కార్యాలయంలో ఆమె తెలిపిన వివరాల మేరకు ఏఎస్పేట వినాయక నగర్ అడ్డు రోడ్డు వద్ద ఓ వ్యక్తి 20 లీటర్ల సారాయిని కలిగి అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా ఆమె తన సిబ్బందితో దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద సేకరించిన సమాచారం మేరకు సమీపంలోని పొలాల్లో సారాయి తయారు చేసేందుకు సిద్ధంగా ఉన్న బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఆమె తెలిపారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తిని కోర్టుకు హాజరుపరచనున్నట్లు వివరించారు.

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు - విపిఆర్ దంపతులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : 2024 నూతన సంవత్సరం జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, సరికొత్త విజయాలను అందించాలని రాజ్య సభ సభ్యులు, నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా మండలి ఛైర్ పర్సన్ ప్రశాంతి రెడ్డి దంపతులు ఆకాంక్షించారు. న్యూ ఇయర్ సందర్భంగా జిల్లా ప్రజలకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. గత తప్పులను సరిదిద్దుకోవడానికి, నూతన లక్ష్యాన్ని సాధించడానికి కొత్త సంవత్సరంతో మరో అవకాశం వచ్చిందన్నారు. కొత్త ఏడాదిలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు. అవధుల్లేని సంతోషంతో 2024.ప్రజల జీవితాల్లో గుర్తుండిపోవాలన్నారు. గతేడాదిలో జరిగిన మంచి కన్నా మరింత మేలు కలగాలని వేమిరెడ్డి దంపతులు ఆకాంక్షించారు. పాత చేదును మరచి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికి విజయం వైపు అడుగులు వేద్దామని పిలుపునిచ్చారు.

అర్ధరాత్రివేళ వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద ఎస్పీ తనిఖీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: అర్ధరాత్రివేళ వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద స్వయంగా వాహనాలను జిల్లా యస్.పి. డా.కె. తిరుమలేశ్వర రెడ్డి తనిఖీ చేశారు. వెంకటాచలం టోల్ ప్లాజా నుండి మనుబోలు వరకు అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీ చేసి వాహనాలలో అక్రమ రవాణా, డాబాలు నిర్వహణ సమయాలు, అక్రమ మద్యం అమ్మకాలను పరిశీలించారు. కారులో తరలిస్తున్న అక్రమ మద్యాన్ని స్వయంగా పట్టుకున్న యస్.పి. చట్టప్రకారం తగిన చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ అణువణువూ క్షుణ్ణంగా సోదాలు నిర్వహించి అక్రమ రవాణాను నియంత్రించాలని అధికారులకు ఆదేశించారు. వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద పోలీసుఅధికారులతో కలిసి కార్లు, బస్సులు, ఇతర వాహనాలను తనిఖీ చేసి, అనుమానిత వ్యక్తులను ప్రశ్నించి చిరునామా, పూర్తి వివరాలు, వేలి ముద్రలు సేకరించారు.అనంతరం మనుబోలు వరకు ఉన్న డాబాలను యస్పి ఆకస్మిక తనిఖీచేసి నిర్వాహకులకు పలు హెచ్చరికలు జారీ చేశారు. డాబాలలో అక్రమ మద్యం అమ్మకాలు ఉండరాదని, నిర్ణయించిన సమయానికే డాబా మూసి వేయాలని ఆదేశాలు. రాత్రిపూట తిరిగే వాహనదారులను అప్రమత్తం చేస్తూ, హైవే పై వాహనాల వేగాన్ని తగ్గించడానికి ఫేస్ వాష్ కార్యక్రమాన్ని పరిశీలించారు.ట్రిపుల్ రైడింగ్,మైనర్ డ్రైవింగ్ చేసేవారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. ట్రిపుల్ రైడింగ్, మైనర్ పిల్లలు వాహనాలను నడిపడమే ప్రమాదాలకు ప్రధమ కారణం.వాహనదారులు సీటు బెల్టు ధరించక పోవటం,అతివేగం, ట్రిపుల్ రైడింగ్,మైనర్ డ్రైవింగ్,ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టీవ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశాలు. అక్రమ రవాణాఎటువంటి చట్టవిరుద్ధ అసాంఘీక కార్యకలాపాల గురించి సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబర్ డయల్ 112 ద్వారా గానీ లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కందుకూరులో చరిత్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న డి. రామాంజనేయులుకు, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయండాక్టరేట్ అందజేసింది. రామాంజనేయులు,క్విట్ ఇండియా ఉద్యమం చారిత్రక అధ్యయనం, నూతన దృక్పథంతో పరిశీలన అను అంశం మీద చేసిన పరిశోధన గాను డాక్టరేట్ అందజేసింది. ఈ పరిశోధన ప్రొఫెసర్ కే. మల్లికార్జున రెడ్డి పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్, అధ్యాపక బృందం శ్రీ రామాంజనేయులు అభినందించారు. టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొత్తం 25 మంది అధ్యాపకులు డాక్టరేట్ డిగ్రీలు కలిగి ఉన్నారు. వారి అనుభవాన్ని విద్యార్థినీ విద్యార్థులు అందరూ వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కందుకూరు మరియు పరిసర ప్రాంత విద్యార్థులను కోరారు.

అవినీతిని ఎత్తిచూపితే అక్రమ కేసులా.!

మాజీ మంత్రి సోమిరెడ్డి విస్మయం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ రివర్స్ విధానాలు, కక్షసాధింపులకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది ప్రశ్నించే హక్కును ప్రభుత్వమే హరించేస్తోంది. అక్రమాలను ఎత్తిచూపి ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయిస్తున్నారుఉదయగిరిలో పేదలకు ఇళ్లకు ఉపయోగించాల్సిన సబ్సిడీ సిమెంట్ ను హౌసింగ్ అధికారి హర్షవర్ధన్ రెడ్డి సొంత భవన నిర్మాణానికి ఉపయోగిస్తూ మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు తదితరులకుఅడ్డంగా దొరికిపోయారు కాలనీ ఇళ్లకు ఉపయోగించాల్సిన కంకర, రాళ్లను కూడా ఆ అధికారి సొంత అవసరాలకు తోలుకున్నట్లు గుర్తించారు అడ్డంగా దొరికిపోయిన అధికారి మరింత బరితెగించి వైసీపీ నేతలతో కలిసి టీడీపీ నాయకులపై దాడులకు పాల్పడటం దురదృష్టకర పరిణామందాడి చేసిన వారిపై కేసులు లేవు కానీ అక్రమాలను బయటపెట్టి, దాడులకు గురైన బాధితులు మాత్రం నిందితులుగా మారిపోయారు అవినీతిఅధికారులపై చర్యలుతీసుకోవాల్సింది పోయి సంబంధం లేని వారితో అట్రాసిటీ చట్టం ప్రకారం కేసులు పెట్టించడం దుర్మార్గమన్నారు. సబ్సిడీ సిమెంట్ ను వాడుకుంటూ దొరికిన అధికారి రెడ్ హ్యాండ్ గా పట్టుకున్న అధికారి మీద చర్యలు లేవు కానీ తెలుగుదేశం పార్టీ నాయకులు మీద మాత్రం అక్రమ కేసులు బనాయించడం ఎంత వరకు సమంజసమని సోమిరెడ్డి ప్రశ్నించారు.

ప్రజానీకానికి 2024 నూతన సంవత్సరం శుభాకాంక్షలు : ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు జిల్లా, రూరల్ ప్రజలకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి 2024 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, పచ్చని పాడి పంటలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జిల్లా ప్రజలందరి తరపున ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో మరోసారి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టి ప్రజలకు రెట్టింపు సంక్షేమ పథకాలను అందించే శక్తిని, ఆరోగ్యాన్ని ఆయనకు ఇవ్వాలని భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రకటనలో తెలియజేశారు.అదేవిధంగా నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డినెల్లూరు జిల్లా,రూరల్ ప్రజలకు, విజయ డైరీ రైతులకు, పాలకులకు, అధికారులకు, సిబ్బందికి, వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

శ్రీరామ మందిరం ప్రారంభానికి అక్షింతలు పంపిణీ

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: శ్రీరామ మందిరం జనవరి 22వ తేదీన ప్రారంభం సందర్భంగా అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. స్థానిక కుక్కల గుంట, కోటమిట్ట, మనుమసిద్ధి నగర్, విజ్ఞేశ్వరపురం తదితర ప్రాంతాలలో ఇంటింటికి అక్షింతలను పంపిణీ చేశారు. శ్రీరామ మందిరం నిర్మాణ నమూనా కరపత్రం, ప్రతిష్ట రోజున ప్రతి కుటుంబంలో నిర్వహించాల్సిన పూజా కార్యక్రమాల కరపత్రాలను వితరణ చేశారు. విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, ఆర్ఎస్ఎస్, బిజెపిల ఆధ్వర్యంలో అక్షంతలు, శ్రీరామ మందిరం నమూనా, పూజా విధాన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూజా విధానాల కార్యక్రమాలు, విశిష్టత పై వివరించారు. రామ జన్మభూమి అయోధ్య ట్రస్ట్ సూచనల మేరకు హిందువులు అక్షంతలను పూజ మందిరాలలో ఉంచుకొని పూజించాలని, అయోధ్య లోని శ్రీరామ మందిరం ప్రారంభోత్సవం వరకు పూజించాలని కోరారు. అనంతరం ఆ అక్షింతలను కుటుంబమంతా కొంత తలపై చల్లుకొని శ్రీరామ దీవెనలు పొందాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నగర కార్యవాహ కొండపల్లి శ్రీకాంత్, విశ్వహిందూ పరిషత్ నాయకులు శశికుమార్, బిజెపి నాయకులు కె.షణ్ముగబాబు, డి. నాగేంద్ర, శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కమిటీ సభ్యులు పిచ్చయ్య ఆచారి, నాగరాజ, జయశంకర్, పి సుబ్రహ్మణ్యం, కుమార్, పి.మంగమ్మ, ఎస్. ప్రసన్న, టీ.లలితమ్మ టి.సురేఖ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టియు యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు ఎమ్మెల్యే కార్యాలయంలో ఎస్ టి యు 2024 డైరీ, జీవోల పుస్తకం, క్యాలెండర్స్ ను కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్ టి యు డైరీ, జీవోల పుస్తకాలలో ఉపాధ్యాయ, ఉద్యోగులకు సంబంధించిన సర్వీస్ విషయాలు ఉన్నాయని అవి ఎంతగానో ఉపయోగపడతాయని మాట్లాడటం జరిగింది. అదేవిధంగా ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వై అశోక్ బాబు, జోన్ కన్వీనర్ గద్దగుంట వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షులు మేకల మోహన్ రావు, రిటైర్డ్ ఎస్టియు నాయకులు చలవాది సత్యనారాయణ, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్టియు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్పందన వేదికను సద్వినియోగం చేసుకోండి : కమిషనర్ వికాస్ మర్మత్

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమీషనర్ వికాస్ మర్మత్ ఆకాంక్షించారు. తేది.01-01-2024 సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయం ఎ.పి.జె అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో ఉదయం 10.00 గంటలకు జరిగే స్పందన వేదికలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం కార్యాలయంలో కమీషనర్ ను నేరుగా కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందుకున్న సమస్యలను వీలున్నంత త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని కృషి చేస్తామని కమీషనర్ తెలిపారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ శ్రీకాంత్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ 2024వ సంవత్సరంలో కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఎమ్మెల్సీ శ్రీకాంత్ ఆకాంక్షించారు.

" నవరత్నాలు -నవ మోసాలు "

పుస్తకాన్ని ఆవిష్కరించిన సర్వేపల్లి టీడీపీ నేతలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పాదయాత్ర సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల్లో 15 శాతం కూడా అమలు చేయకుండా ఘోర వైఫల్యం చెందారని, నవరత్నాలు నవమోసాలుగా మారాయని ధ్వజమెత్తిన టీడీపీ నేతలుliహామీలను తుంగలో తొక్కిన జగన్ రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని మండిపాటు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి రావూరి రాధా కృష్ణమ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్, సన్నారెడ్డి సురేష్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు మావిళ్లపల్లి శ్రీనివాసులు నాయుడు, ముత్తుకూరు మండల ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్, తెలుగు యువత అధ్యక్షులు ఈపూరు మునిరెడ్డి, యదనపర్తి శ్యామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు